# పత్రికా ప్రకటన

తేది.06-02-2017.

# జాతీయ మహిళా పార్లమెంట్‌కు భద్రతా చర్యలు

## పోలీస్ నిఘా నీడలో విజయవాడ

దేశంలోనే ప్రప్రథమంగా జరుగుతున్న జాతీయ మహిళా పార్లమెంట్ మన విజయవాడ నగరంలో పవిత్ర సంగమం వద్ద ది.10.02.2017 నుండి ది.12.02.2017 వరకు జరుగుతుంది. ఈ సమావేశానికి దేశవిదేశాల నుండి రాజకీయ మరియు వివిధ రంగాల్లో విజయవంతమైన మరియు ఆదర్శవంతమైన మహిళా ప్రతినిధులు పాల్గొననున్నారు.

దేశం నలుమూలల నుండి సుమారు 8 వేల నుండి 10 వేల మంది వరకు మహిళలు మరియు విద్యార్థులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించనుంది. మహిళల భద్రతలను దృష్టిలో ఉంచుకుని నగర పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.

**ఇందులో భాగంగా...**

- రైల్వేస్టేషన్, బస్టాండ్, విమానాశ్రయం వద్ద మరియు అక్కడి నుండి సమావేశం జరిగే స్థలానికి వెళ్ళే మార్గంలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నాము.
- సభాస్థలి దగ్గరకు వెళ్ళేముందు అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపడం జరుగుతుంది.
- సభాస్థలం మరియు దాని చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో పోలీసు జాగిలాలను, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, ప్రత్యేక భ్రదతా బృందాలు, మెటల్ డిటెక్టర్లు, డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఉపయోగించి కట్టుదిట్టమైన నిఘాతో పూర్తి భద్రతా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం మాత్రమే లోనికి అనుమతించడం జరుగుతుంది.
- మహిళా ప్రతినిధులు మరియు విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 16 మంది మహిళా పోలీస్ అధికారులు 500 మంది మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా ఉపయోగించడం జరిగింది.
- అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సీసీ కెమేరాలను మరియు డ్రోన్‌లతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది.
- ప్రతినిధులు మరియు విద్యార్థులకు కేటాయించిన విడిది ప్రదేశాల వద్ద కూడా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.
- సురక్షితమైన మరియు సువిశాలమైన పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.
- సభాస్థలి మరియు దాని చుట్టుప్రక్కల ప్రాంతాల్లో విస్తృతమైన పోలీస్ పెట్రోలింగ్ 24 గంటలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

- ⇨ పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు ముందుగానే శిక్షణ ఇవ్వడం ద్వారా భద్రతా ఏర్పాట్లపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుంది.

- ⇨ రద్దీని దృష్టిలో ఉంచుకుని కనకదుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవాలయం మరియు ఇతర పర్యటక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

- ⇨ మహిళల భద్రత కొరకు ప్రత్యేకంగా మహిళా రక్షక్ దళాలను ఉపయోగించడం జరుగుతుంది.

- ⇨ దొంగతనాలు మరియు వివిధ నేరాలను అరికట్టేందుకు మరియు నేరస్థులను గుర్తించేందుకు ప్రత్యేక క్రైమ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. క్రైమ్ బృందాలను పిలిపించి వివిధ జిల్లాల నుండి నేరస్థులను గుర్తించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- ⇨ సత్వర పోలీస్ స్పందన మరియు సమాచారం కొరకు ప్రత్యేకంగా పోలీస్ కంట్రోల్ రూమ్‌ను సభాస్థలం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుంది.

- ⇨ అసాంఘిక శక్తులు విద్రోహ చర్యలకు పాల్పడకుండా విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

- ⇨ ప్రతినిధులు మరియు ఆహుతుల సహాయార్థం వీలైనన్ని హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

-- xx --